శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కలెక్టరేట్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త-కలెక్టరేట్** నగరంలోని కలెక్టరేట్లో భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ కార్తీక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జాయింట్ కలెక్టర్, 100 అడుగుల స్థూపం వద్ద మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారులందరికీ జాయింట్ కలెక్టర్ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయభాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు, జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, పలువురు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనర్‌కు కలెక్టర్ చే ఉత్తమసేవపత్రం



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 26, ప్రభాతవార్త:** 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ విధుల నిర్వహణలో అత్యుత్తమ సేవలకు గాను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజకు జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రంను అందుకున్నారు.

## జిల్లా కలెక్టర్‌చే నెల్లూరుఆర్డీవో అనూషకు అవార్డ్



**నెల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త-కలెక్టరేట్** 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ,జిల్లా అధికారి విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు నెల్లూరు ఆర్డీవో అనూష జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అవార్డ్ అందుకున్నారు.

## ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు క్రైమ్, జనవరి 26, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీసులో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్పీ జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్పెషల్స్ బ్రాంచ్, క్యాంప్ ఆఫీస్ సిబ్బందికి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపిన తదుపరి పోలీస్ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగురవేసి, అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి, నేతి మీఠాయిలు పంచిపెట్టారు. గణతంత్ర దినోత్సవం గొప్పతనం గురించి తెలుపుతూ దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా త్యాగాలు చేసి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను స్మరిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలకు, పోలీస్ యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాన వేడుకలలో భాగంగా జిల్లా యస్.పి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయ సబార్డినేట్ కృష్ణకు పురస్కారం



**కావలిరూరల్, జనవరి26 ప్రభాత వార్త** కావలి ఆర్డీఓ కార్యాలయం లో పనిచేస్తున్న ఉద్యోగి మైనంపాటి కృష్ణ విధినిర్వహణలో విశిష్ట సేవలం దించి ఉన్నతాధికారులు, సహఉద్యోగుల మన్నలను పొంది గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతులమీదుగా ఆదివారం ఉత్తమ ప్రశంశాపత్ర పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ ప్రజావైద్యులు డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఆశీస్సులతో కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్‌ల సహకారంతో ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం డాక్టర్ ప్రభాకర్‌నాయుడు హాస్పిటల్ సిబ్బంది, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది కృష్ణకు అభినందనలు తెలియచేశారు.

## కట్టుబడిపాలెంలో కూటమి సభ్యుల ఆత్మీయ సమావేశం



**దగదర్తి, జనవరి 26, ప్రభాత వార్త** దగదర్తి మండలం లోని కట్టుబడిపాలెం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దగ్గుమాటి కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణాలు చేపడతామని తెలియజేశారు. స్థానిక ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పరిశీలించారు. కట్టుబడిపాలెం గిరిజన కాలనీలో టీడీపీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఇన్‌ఛార్జ్ వెంకట్ యాదవ్, సుధాకర్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పమిడి రవికుమార్, హనుమంతరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వసాయిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,జనవరి 26 ప్రభాతవార్త-విద్య** నగరం లోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి విద్యాసంస్థల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టన్ ఎన్.సత్యనారాయణ జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మహనీయుల త్యాగాల ఫలితంగా సే ్వచ్చవాయువులను పీలుస్తున్నామని, యువత వారి ఆశయసాధనకు కృషిచేయ్యాలన్నారు. అనంతరం విద్యార్దులు ప్రదర్శించి సాంస్కృతికి కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కందుకూరు, జనవరి 26, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సమానత్వం, సౌభ్రాతృత్వం కలిగి జీవించాలని అందుకోసమే భారత రాజ్యాంగాన్ని నిర్మించి మనకు అందించారని, ఆ రాజ్యాంగబద్ధంగా మనందరం నడుచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మహనీయుల సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, మోదడుగు వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీనివాసులు, వడ్డెళ్ళ రవిచంద్ర, గడ్డం మాలకొండయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ, చుండూరి శ్రీను, షేక్ సలాం, మేడ మల్లిఖార్జున, ముప్పవరపు వేణు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా డ్వామా ప్రాజెక్ట్ పిడి గంగాభవానికి ప్రశంస పత్రం



**నెల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త-కలెక్టరేట్** పోలీస్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఆదివారం జరిగాయి. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా జిల్లా డ్వామా ప్రాజెక్టు అధికారిణి గంగాభవాని ఉత్తమ ప్రశంస పత్రమును అందుకున్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లక్ష్యాలను సాధించడంలో ముందంజలో ఉన్నారు. ఆమె సేవలను గుర్తించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అధికారులు, సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలను తెలియజేశారు.

# అట్టహాసంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**నెల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త-కలెక్టరేట్** వికసిత భారత్ లక్ష్యసాధనలో భాగంగా స్వర్ణాంధ్ర రాష్ట్ర విజన్ ప్రణాళికలోని పది సూత్రాల అమలుకు అకుంఠిత దీక్షతో పని చేస్తామని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అత్యంత వైభవంగా జరిగిన వేడుకల్లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ వెంటరాగా జిల్లా కలెక్టర్ ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల రంగుల బెలూన్లను, శాంతి కపోతాలను గాలిలోకి ఎగురవేశారు. ఈ వేడుకలకు జెడ్పి చైర్ పర్సన్ అనం అరుణమ్మ, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళికలోని పది సూత్రాలైన పేదరిక నిర్మూలన, ఉపాధి, నిపుణులైన మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, ఇంధన ఆదా, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్నాలజీల లక్ష్యయ సాధన కు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరిస్తూ పి.యం.కిసాన్ పథకం క్రింద అర్హులైన 1,67,240 మంది రైతు కుటుంబాలకు 6 వేల రూపాయలు చొప్పున 66.75 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసామన్నారు. అదేవిధంగా 561 రైతు సేవ కేంద్రాల ద్వారా 19,210 నాణ్యమైన వరి, వేరుశనగ, పెసర, మినుము విత్తనాలను సుమారు 6 కోట్ల 78 లక్షల రూపాయల సబ్సిడీతో 24,800 మంది రైతులకు అందించామన్నారు. నీటి వినియోగదారుల సంఘ ఎన్నికలు నిర్వహణ ద్వారా 4,048 మంది టీసీలు, డీసీలు, పిసీలుగా ఎన్నికయ్యారన్నారు. అలాగే 424 వ్యవసాయ ఫీడర్ల ద్వారా రెండు లక్షల నాలుగు వేల మంది వ్యవసాయ వినియోగదారులకు పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు సరఫరాకు సబ్సిడీ కింద 397.62 కోట్ల రూపాయలను చెల్లించామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,72,000 మంది విద్యార్థులకు 45 కోట్ల 40 లక్షల రూపాయలతో 8 రకాల వస్తువులను స్టూడెంట్ కిట్స్ రూపంలో సరఫరా చేశామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద 1,52,000 మంది విద్యార్థులకు 34 కోట్ల 54 లక్షల రూపాయల వ్యయంతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనాన్ని ఈ నెల నాలుగో తేదీ నుండి అమలు చేశామన్నారు. భూముల రీ సర్వే ను తిరిగి ప్రారంభిస్తున్నామని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 35 గ్రామాలలోని 85,479 ఎకరాల 9 సెంట్లు రీ సర్వే చేస్తున్నామన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి వంద రోజుల్లో 5150 గృహాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నెలకు 4000 రూపాయల చొప్పున ప్రతినెల 3,09,273 మందికి 132.15 కోట్ల రూపాయలను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 15 వ ఫైనాన్స్ నిధులు 78.59 కోట్ల రూపాయలను గ్రామ పంచాయతీలకు జమ చేసామన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 945 పాట్ హోల్స్ ను గుర్తించి 2.12 కోట్లతో పునరుద్ధరించామని, 6.20 కోట్లతో డివైడర్ల నిర్మాణం, సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే 19 కోట్ల రూపాయలు వ్యయంతో మిషన్ పార్ట్ హోల్ ఫ్రీ వర్క్స్ కింద 770 కిలోమీటర్ల రోడ్డును పార్ట్ హోల్ ఫ్రీ చేస్తున్నామని ఇప్పటివరకు 280 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. అలాగే జల జీవన్ మిషన్ కింద 200 పనులను 57.82 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్నామన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. మొదటిగా పాడుదమా స్వేచ్ఛా గీతం, ఎగరేయుదమా జాతీయ పతాకం అంటూ కోవూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థినులు దేశభక్తిని పెంపొందించేలా, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జనగణమన జనయిత్రి మా భరతభూమి అంటూ జాతీయ నాయకుల వేషధారణలో శేష ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యం ఆహుతులకు ఉత్తేజం కలిగించింది. విద్యార్థులతో పాటు వారికి శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయిని కూడా వారితో కలసి సమానంగా నృత్యం చేయడంతో అందరి ఆనందానికి కారణమైంది. తదుపరి వందేమాతరం గీతాలాపనతో నెమ్మదిగా ప్రారంభించిన ముత్తుకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు చివరలో హం ఇండియా వాలే అంటూ హుషారెత్తించారు. ఆ తదుపరి శాంతినికేతన్ గీతం సబర్మతి సంకేతం అంటూ ఓవెల్ స్కూల్ విద్యార్థులు, త్రివర్ణ పతాక రంగులతో కావలి ఏపీ రెసిడెన్షియల్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థినిలు జాతీయ పతాకాన్ని అద్భుతంగా ప్రదర్శించగా, చివరగా వచ్చిన గొలగమూడి బీసీ వెల్ఫేర్ విద్యార్థులు జయహో అంటూ వివిధ కళాకృతుల ఆకారాలతో అలరించారు.

**విజ్ఞానదాయకంగా ప్రభుత్వ శాఖల శకటాలు..** రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ సాగిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మొదటగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ఎన్ఆర్ఇజిఎ పథకాలను వివరిస్తూ జిల్లా గ్రామీణ అభివృద్ధి శకటం, జిల్లా నీటి యజమాన్య సంస్థ శకటం, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేసిన పేద ప్రజల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ను వివరిస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ శకటం, పేదల గూడు కోసం లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న ఎన్టీఆర్ కాలనీలను తెలిపే గృహ నిర్మాణ శాఖ శకటం,ఇంకా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, జల వనరుల శాఖ, వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ ఐసిడిఎస్ శకటాలు అలరించాయి. ఇందులో ఐసిడిఎస్, డి ఆర్ డి ఏ, పశుసంవర్ధక శాఖల శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

**స్టాళ్లను సందర్శించిన కలెక్టర్** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, జేసీ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. జిల్లా పంచాయతీశాఖ, ఐసిడిఎస్, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, మెప్మా, వైద్యారోగ్య శాఖ, ఐ టి డి ఎ, మత్స్యశాఖ, విద్యుత్, పౌర సంఘరాలు, సహకార, రోడ్డు భవనాలశాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించేలా ఏర్పాటుచేసిన స్టాళ్ల అందరిని ఆకట్టుకున్నాయి. ఆయశాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

**విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు పంపిణీ** గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభచూపిన కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.

## మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యం : కమిషనర్ సూర్యతేజ




**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 26,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేద్దామని కమిషనర్ సూర్య తేజ ఆకాంక్షించారు. 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా కార్యాలయం ప్రాంగణంలో ఎన్.సి.సి. క్యాడెట్ల కవాతుతో కమిషనర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను కమిషనర్ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి హాజరై జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త రహిత నెల్లూరు నగర సాకారానికై త్వరలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. భూగర్భ డ్రైనేజి పనులను వేగవంతం చేసి స్వచ్ఛ నెల్లూరును రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పరిశుద్ధమైన తాగునీటి సరఫరా, దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని కమిషనర్ తెలిపారు. పార్కుల నిర్వహణతో పాటు నగర వ్యాప్తంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేపడుతామని కమిషనర్ పేర్కొన్నారు. నగర ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించేందుకు అవసరమైన ఉత్తమ సేవలను అందించేందుకు నగర పాలక సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల క్రమశిక్షణతో సాధించిన స్వతంత్ర స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నగరపాలక సంస్థ సిబ్బంది విధుల్లో నిబద్ధత పాటించాలని ఆశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నెల్లూరు నగరపాలక సంస్థ ఆదర్శంగా నిలిచేలా అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని మేయర్ పిలుపునిచ్చారు. అనంతరం నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి కమిషనర్, మేయర్ లు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో భాగంగా బి.వి.యస్. బాలికల పాఠశాల విద్యార్థినులు ఆలపించిన వందేమాతరం గీతం,దర్గామిట్ట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్క ృతిక నృత్యం వీక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్తార్ బాషా, నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, విభాగాల అధికారులు, ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను, రాజ్యాంగ నిర్మాత సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి నుడా వైస్ ఛైర్మన్ సూర్యతేజ
### భిన్నత్వంలో ఏకత్వంతో భాసిల్లుతున్న మన దేశానికి రాజ్యాంగమే దిక్సూచి



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 26,ప్రభాతవార్త:** బ్రిటిష్ వాళ్ళతో నలిగిపోయిన భారతీయులకు స్వాతంత్రం తీసుకొచ్చి అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులను ఎల్లవేళలా మనం స్మరించుకోవాలని నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ తెలియజేసారు. నుడా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. నుడా సెక్రటరీ పెంచల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నుడా చైర్మన్ కోటంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ పీల్చే గాలి, భూమి ఆంగ్లేయుల కబంధహస్తాల్లో ఉంటే.. మహనీయులు ప్రాణ త్యాగం చేసి స్వాతంత్రాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆ సేతు హిమాచలం మనమంతా సమానమేనని చెబుతూ మనకు దశ, దిశ నిర్దేశించిన రాజ్యాంగ్యాన్ని రూపొందించారని వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం మనదేనంటూ ఆయన వివరించారు. ఈ గణతంత్ర దినోత్సవం నుంచి స్వచ్ఛత వైపు అడుగులేద్దామని ఆయన పిలుపునిచ్చారు. నుడాను ఏపీలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలన్న ఆయన పిలుపునిచ్చారు .నుడా అభివృద్ధికి ప్రజలు రోజుకి రెండు గంటలైనా కేటాయించాలని కోరారు. స్వాతంత్రం తరువాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించిందని వెల్లడించారు. సిటీ ప్లానర్ హిమ బిందు, నుడా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంతర్జాతీయ కాయిన్స్‌ఎక్స్‌పో-2025 : పెద్దసంఖ్యలో పాల్గొన్న విద్యార్దులు,ప్రజలు




**నెల్లూరు,జనవరి26 పభాతవార్త-విద్య** గత రెండురోజులుగా నగరంలోని స్థానిక పార్ధసారధి నగర్‌లోని సద్గురు సిల్వర్‌ఓక్స్ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ కాయిన్స్, కరెన్సీ ఎక్స్‌పో- 2025 ఆదివారంతో ముగింసింది.ఈ ముగింపు వేడుకల్లో ఆర్ఐఓ ఆదూరు శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మన దేశ చరిత్రతోపాటూ ఇతర దేశాలకు చెందిన చరిత్రను కూడా ఒకే దగ్గర చేసేలా చేయటం గర్వకారణమన్నారు. ఇంతటి అద్భుతమైన ప్రదర్శనను ఉచితంగా ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. నిర్వాహకులు సద్గురు సిల్వర్‌ఓక్స్ పాఠశాల డైరెక్టర్స్ షణ్ముఖ ఆచారి, వెంకటాద్రి నాయుడులు మాట్లాడుతు ప్రముఖ కోచింగ్ సెంటర్ అయిన విజయవాడకు చెందిన శ్రీధర్ సిసిఈ అకాడమి అధినేతలు శ్రీధర్,సుధీర్‌ల సౌజన్యంతో తమ విద్యాసంస్థలో విజయవంతంగా నిర్వహించటం జరిగిందన్నారు. ఈ ఎక్స్‌పో విజవంతం అవ్వడానికి కృషిచేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.ఎంతో వ్యయ ప్రయాసలకు ఓడ్చి ఈ ప్రదర్శనను నెల్లూరులో నిర్వహించటం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుండి విద్యార్దులు, ప్రజలు పెద్దసంఖ్యలో హజరైయ్యారాన్నరు.ఈ ప్రదర్శనలో ప్రపంచలంలోని అతి చిన్నదైన, అతి పెద్దదైన నోట్లతోపాటూ బంగారు, వెండి తో తయారు చేసిన కరెన్సీ ప్రధాన ఆకర్షనగా నిలిచాయన్నారు. సుమారు 250 దేశాలకు చెందిన కరెన్సీ, ప్రాచీన కాలానికి చెందిన 5వేలకు పైగా నాణేలు, రిజర్వ్‌బ్యాంక్ ప్రత్యేకంగా అచ్చువేసిన రూ.1000, 200, 250,125, 50, 100, 10 కాయిన్స్, రాజులు, చక్రవర్తులు వినియోగించిన నగదు, అలాగే ఇతర దేశాలకు చెందిన స్టాంపులు ప్రదర్శనలో ఉంచామన్నారు. తాము ఊహించిన దానికంటే సందర్శకులు అధికంగా రావటం సంతోషంగా ఉందన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విచ్చేసి ప్రారంబించటం చాలా సంతోషంగా ఉందని ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బవిష్యత్‌లో ఇటు వంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం శ్రీధర్ అకాడమి అధినేత సుదీర్‌ని శాలువా కప్పి, అరుదైన మెక్కలను అందించి ఘనంగా సత్కరించారు. ఎమ్ఈఓ బి.సుధాకర్, సి.గౌరి, పాఠశాల అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర వేడుకల



**కోవూరు, జనవరి 26(ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నిర్మలానందబాబా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీహరి, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డీఈ శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ కార్యాలయంలో మోహన్‌రావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, కోవూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ కిషోర్, సంఘమిత్ర కార్యాలయంలో సుబ్బరాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవోలు రహీమ్ , వై. చెంచులక్ష్మమ్మలు మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ 76 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకొన్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాసర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూద న్‌రావు , సీనియర్ అసిస్టెంట్‌లు సుధా,కిరణ్, ఆర్ఐ , సర్వేయర్ రమేష్ గౌడ్, తదితరులు మండలంలోని అన్ని గ్రామాల గ్రామరెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు, జనవరి26 ప్రభాతవార్త–విద్య :** నగరంలోని స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భరంగా జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర సమర యోదులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతు ఎంతొ మంది మహనీయుల త్యాగాల ఫలితం నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛావా యువులని, అలాగే త్రివిధ ధళాల గస్తీలో మన దేశం సుఖశాంతులతో ఉందన్నారు. అనంతరం మిఠాయి లను పంచిపెట్టారు. ఈ కార్యమ్రంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్, గుర్రం కిషోర్‌బాబు, శ్రీరాం, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, ప్రసాద్‌యాదవ్, ప్రశాంత్, సందీప్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓవెల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు, జనవరి26 ప్రభాతవార్త–విద్య :** నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఓవెల్ విద్యాసంస్థల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత రంగిశెట్టి వేణు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహనీయుల త్యాగాల ఫలితంగా స్వేచ్ఛవాయువులను పీలుస్తు న్నామని , యువత వారి ఆశయసాధనకు కృషి చేయ్యాలన్నారు. అనంతరం విద్యార్దులు ప్రదర్శించి సాంస్కృతికి కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిఈఓ ఆర్.ప్రమీల, ఈడి బాలు, జిఎం మహదేవ్, ఎజిఎం, ప్రిన్సిపాల్స్, అద్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యలయాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**రాపూరు, జనవరి26ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాపూరు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యలయాలలో మువ్వన్నెల జాతియ జెండా రెపరెపలాడింది. తహశిల్దార్ కార్యలయంలో తహశిల్దార్ లక్ష్మీ నరసింహం, యంపీడీఓ కార్యలయంలో యంపీడీఓ మారెళ్ళ భవాని, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకట రాజేష్, ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరస్వతి, ఐసిడిఎస్ కార్యలయంలో సిడిపిఓ సునంధ, అటవీకార్యలయంలో రేంజర్ రవీంధ్ర బాబు, ఆర్టీసి డిపోలో మేనేజర్ అనీల్ కుమార్, వెలుగు కార్యలయంలో ఎపియం రాధా, విద్యాశాఖాధికారి కార్యలయంలో యంఇఓ జి.శ్రీనివాసులు, తదితరలు జాతియ జెండాను ఎగురవేసి జెండాకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలు, గ్రామ సచివాలయాలలో ఆయా పంచాయితీల కార్యదర్శులు, సచివాలయం కార్యదర్శులు జాతియ జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతియ జెండాను ఎగురవేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో యంపీడీఓ కార్యలయంలో యంపీపీ కుమర్మరిగుంట ప్రసన్న, కార్యలయం సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం మనది



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం బారత రాజ్యాంగం అని డాక్టర్ చీదరాల చెన్నయ్య పేర్కున్నారు. నారాయణపురం పాఠశాలలో 73 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థి దశ నుండే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు. రాజ్యాంగం గురించి తెలుసుకుంటే ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. టీచర్ తుమ్మల కల్పన, విద్యాకమీటి చైర్మన్ మొర్ల గోవర్దన్, మిండ వెంకటేశ్వర్లు, రామారావు గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో

### ఘనంగా గణతంత్ర వేడుకలు



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త :** నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఎజిఎం రవి వర్మ ఆద్వర్యంలో ప్రిన్సిఫల్ ఇస్మాయిల్ నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ శ్రీహరి హాజరైయ్యారు. జాతీయ జెండాను ఎగుర వేసి గణతంత్ర వేడుకల యొక్క విశిష్టత గురించి ఆయన తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని పౌరహక్కుల గురించి వివరించారు. హైస్కూల్‌లో కో ఆర్డినేటర్ రాఘవరెడ్డి మాట్లాడుతు రాజ్యంగం గురించి తెలియజేశారు. విద్యార్దులు చిన్న తనం నుండి క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత స్దానంకి వెలుతారని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు ముఖ్య అతిధుల చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పిల్లలు జాతీయ జెండాకు వందన చేసి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందోత్సహాల మద్య నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇ.ఓ నారాయణరెడ్డి, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## విడవలూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విడవలూరు, జనవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రం తాసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, గ్రామ సచివాలయ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కె. చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్ కుమారి మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు పోరాట సమరయోధులు రాజ్యాంగాన్ని సాధించి అందులో భారతదేశంలో గణతంత్ర దినోత్సవంగా తీసుకురావడం ఏర్పడింది. భారతదేశంలో ప్రతి పౌరుడు జనవరి 26 గణతంత్ర వేడుకలను జరుపుకుంటారని తెలియజేశారు. అంతకు ముందు సచివాలయంలో టిడిపి నాయకులు పొన్నలూరు పురం రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి విద్యార్థులచే జాతీయగీతం ఆ లపించారు. వావిళ్ళ శ్రీ సరస్వతీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల కూడా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పి.నరేష్, పంచాయతీ కార్యదర్శి ఎస్దా నీ భాష, కస్పాండర్ కౌసల్య, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన దేశంపై ప్రతిఒక్కరూ మక్కువ పెంచుకోవాలి..!



**కావలి, జనవరి26 ప్రభాతవార్త :** మన దేశంపట్ల ప్రతిఒక్కరూ మక్కువ పెంచుకోవాలని, జెండానీడలోనే మన మందరం బ్రతుకుతున్నామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగమే ఈరోజు మనకు స్వేచ్ఛ లభించిందన్నారు. కావలి పట్టణంలోని ట్రంకురోడ్డులో "ఐ లవ్ కావలి" ఐకానిక్ సెల్ఫీ పాయింట్‌వద్ద ఎమ్మెల్యే దగుమాటి ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవవేడుకలు అంబరాన్నంటాయి. వేలాదిమంది విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులమద్య వందడుగుల స్థూపంపై జాతీయజెండాను ఎమ్మెల్యే దగుమాటి ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే దగుమాటితో విద్యార్థులు సెల్ఫీఫోటోలు దిగేందుకు పోటీలుపడ్డారు. ఐకానిక్ సెల్ఫీపాయింట్ విద్యార్థుల కేరింతలు, ఆనందోత్సాహాలమద్య దద్దరిల్లింది. దేశభక్తి గీతాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెల్‌ఫోను, సైన్సు, ఉద్యోగాలపై మక్కువతో దేశభక్తిని మర్చిపోతున్నామన్నారు. ప్రతిఒక్కరూ దేశభక్తికలిగి ఉండాలన్నారు. మూడుకోట్లమంది ఆత్మార్పణచేస్తే మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 1950 జనవరి 26 రాజ్యాంగం పుట్టినరోజే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మహనీయుల త్యాగాల ఫలితాలను మర్చిపోకూడదన్నారు. కాస్మోపాలిటిన్ సిటీగా కావలి రూపాంతరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వాల ప్రణాళికలు, అధికార యంత్రాంగం సహకారంతో కావలి కనకపట్నం కావడం ఖాయమన్నారు. విద్యార్థులను ఆకట్టుకుంటూ గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, తహశీల్దారు శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, టూటౌన్ సిఐ గిరిబాబు, ఎస్ఐలు సుమన్, జమాల్, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖన్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పట్టణ కార్యదర్శి జ్యోతిబాబురావు, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అలేఖ్య, తిరివీధి ప్రసాద్, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థులు భారీఎత్తున తరలివచ్చారు. ఆ ప్రాంతం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది.

## బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానం త్వరలో నెరవేరబోతుంది



**కావలి, జనవరి26 ప్రభాతవార్త :** బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానంలో కావలి కనకపట్నం అవుతుందని చెప్పడం జరిగిందని అది త్వరలో నెరవేరబోతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో ఆదివారం జాతీయజెండాను ఆర్డీఓ వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే దగుమాటి జెండావందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జల, వాయు, ఉపరితల రవాణామార్గాలైన రామాయపట్నంపోర్టు, ఫిష్షింగ్ హార్బర్, తర్వలో రానున్న దామవరం ఎయిర్‌పోర్టు, నెంబర్–16 హైవే, రైల్వేలైన్ అనుసంధానమై ఉన్నాయన్నారు. దీంతో వేగవంతమైన రవాణావ్యవస్థ, వీటివల్ల లక్షలాదిమందికి ఉపాధి కలుగుతుందన్నారు. 125000 కోట్ల రూపాయల బిపిసిఎల్ రిఫైనరి ప్రాజెక్టుకు ఈ ఏడాది జూన్, జులై మాసాల్లో శంకుస్థాపన జరిగే అవకాశముందన్నారు. ఇండోసెల్‌తోపాటు మరికొన్ని పారిశ్రామిక సంస్థలు కార్యకలాపాలకు సిద్దం చేస్తున్నాయన్నారు. ప్రాజెక్టులన్నీ ప్రారంభమైతే ప్రస్తుతం కావలి జనాభా 1.5లక్షల నుంచి 7.5లక్షలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలరాకతో కాస్మోపాలిటిన్ నగరంగా రూపుదిద్దుకోవడం జరగుతుందన్నారు. దీంతో బ్రహ్మంగారు చెప్పిన కావలి కనకపట్నం సహకారమవుతుందన్నారు. మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా సాగునీరు, మంచినీరు, రోడ్లు, మురుగునీటి కాలువలు ఇలా అన్ని వ్యవస్థలు ప్రజలకు అవసరమైన రీతిలో తీర్చిదిద్దుతామన్నారు. అలాగే, పెద్దపవ నిరోడ్డుకు రైల్వే అండర్‌పాస్, ఫైర్‌ఆఫీస్ రోడ్డు ఎదురుగా వెంగళరావునగర్ అనుసంధానం చేస్తూ ఆర్ఓబి నిర్మాణానికి డిపిఆర్‌లు సిద్ధమన్నారు. త్వరలో కార్యరూపంలోకి తీసుకురావడం జరగుతుందన్నారు. వెంగళరావునగర్, ఇందిరమ్మకాలని, ముసునూరును అనుసంధానంచేస్తూ అంతర్గత వలయరహదారి నిర్మాణం చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఉదయగిరి రోడ్డును కలుపుకుని పట్టణ పడమటివై పునుంచి ముసునూరు పైతట్టునుంచి జాతీయరహదారిని కలుపుతూ బైపాస్ నిర్మాణానికి ప్రతిపా దనలు కేంద్రమంత్రి గడ్కరీకి పంపడం త్వరలో ఆమోదంపొంది నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతుందన్నారు.

**–56కోట్లతో చేపట్టిన అమృత పథకం** 56కోట్లతో చేపట్టిన అమృత పథకం పనులు పూర్తిచేసి 7500 నివాసాలకు కొత్తగా కుళాయి కనెక్షన్, అమృత–2 ద్వారా మంచినీటి సమస్యలకు సమగ్ర పరిష్కారం చేస్తున్నామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. జలజీవన్ మిషన్‌ద్వారా మంచినీటి సమస్యలేని కావలి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. అలాగే, సాగునీటిపరంగా నియోజకవర్గాన్ని డెల్టాగా తీర్చిదిద్ది ప్రతిరైతు కళ్లల్లో ఆనందం చూడడమే తన లక్ష్యమన్నారు. కావలి పట్టణంలో 16కోట్లరూపాయలతో సిసిరోడ్ల నిర్మాణానికి కసరత్తు చేస్తున్నామన్నారు. మరిన్ని రోడ్లుకు ప్రతిపాదనలు చేశామన్నారు. రూరల్ ప్రాంతంలో 27కోట్ల రూపాయలతో సిసిరోడ్ల నిర్మాణం ఇది జిల్లాలోనే కావలిని ప్రథమస్థానంలో ఉంచబోతుందన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ సహకారంతో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుని నియోజకవర్గాన్ని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ మాట్లాడుతూ కావలి డివిజన్ ప్రగతిని సభముందుంచారు. తహశీల్దారు శ్రావణ్‌కుమార్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అలేఖ్య, పోలీసు అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. పలువురికి ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రశంశాపత్రాలను అందచేశారు.

## జెండాను ఆవిష్కరించిన విజయన్



**నెల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త–వైద్యం :** నగరంలోని విద్యుత్ భవన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు అధికారులకు, సిబ్బందికి, రైతులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. కలెక్టర్ ఆఫీస్ అవార్డ్స్, కార్పొరేట్ ఆఫీస్ అవార్డ్స్, విద్యుత్ భవన్‌లో అవార్డ్‌న్స్ అందుకున్న గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్స్ ఏ.సోమశేఖర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కనస్ట్రక్షన్ పరందామయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, డిప్యూటీ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో గణతంత్ర వేడుకలు



**ఉదయగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల నందు ఆదివారం 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు అసోసియేషన్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి దశభక్తి స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**అల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త:** అల్లూరు నగర్ పంచాయతీ పరిధిలోని అల్లూరు మారుతి కాలనీలో శనివారం రాత్రి తంబి రమేష్ 34 ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది కుటుంబ కలహాలతో ఉరివేసుకొని మృతి చెందిన రమేష్ కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు రమేష్ మృతి పై అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వ ఆసుపత్రి నందు బంధువులు వాదోపవాదనలుకు దిగారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమాస్టరం నిర్వహించి మృతదేహాన్ని బంధువులు అప్పగించినారు

## నలదలపూరులో ఘనంగా 76వ గణతంత్రవేడుకలు



**వలేటివారిపాలెం జనవరి 26, ప్రభాతవార్త :** చదువులేని ఉప్పు రమేష్ అను నేను సినీనటుడుని రచయితనయ్యానని నిర్మాణం లోని 'వీడే–మనవారసుడు' అనే సినిమా నటుడు రమేష్ అన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేస్తున్న మీరు ఇష్టపడి చదివితే ఎంతో గొప్పవారవుతారని విద్యార్దులను ఉద్దేశించి అన్నారు. ఆదివారం మండలంలోని నలదలపూరు హైస్కూలులో 76వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి.మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సినీనటుడు రమేష్‌తోపాటు గ్రామప్రముఖులు పొన్నగంటి రామయ్య, మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు పూర్వవిద్యార్దుల సంఘం నాయకులు నల్లూరి కృష్ణమూర్తి, కందుకూరు ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ బి.నాగేశ్వరరావు, ట్రజరర్ కొల్లూరి హరిబాబు, ప్రముఖ అస్ట్రాలజిస్టు అత్తోట వెంకటేశ్వర్లు తదితరులు ముఖ్యఅతిధులుగాహాజరయ్యారు. తొలుత హెచ్ఎం మాధవరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభకు ఆయనే అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సినీనటుడు రమేష్ మాట్లాడుతూ తాను చిన్నప్పుడు బడికి పోలేదన్నారు. బరెగొడ్ల కాపరిగా వెళ్లానన్నారు. ఆ తరువాత విద్యయొక్క ఆవశ్యతను గుర్తించి చదువుకున్నట్లు తెలిపారు. సకాలంలో చదవని నేను పట్టుదలతో విద్యనేర్చి సినీనటుడగానూ, రచయితగానూ, గాయకుడుగానూ నిర్మాతగానూ స్దిరపడినట్లు తెలిపారు. కష్టపడి/ఇష్టపడి చదివే మీరు ఎంతో గొప్పవారవతారన్నారు. నలదలపూరు, శింగమనేనిపల్లె, పరిసర ప్రాంతాల్లో తాను చిత్రీకరిస్తున్న 'వీడే–మనవారసుడు' అనే సినిమాను మిత్రులు కొల్లూరి హరిబాబు, చలంచర్ల సుబ్బారావు, పెద్దలు పొన్నగంటి రామయ్యల సహాయం ప్రశంసనీయమన్నారు. సినిమా త్వరలో రిలీజ్ కానుందని వివరించారు. హెచ్ఎం మాధవరావు మాట్లాడుతూ రమేష్ జీవితం విద్యార్దులకు స్ఫూర్తి దాయకంగా ఉందన్నారు. పొన్న గంటి రామయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్దానికంగా నివాసం ఉంటే విద్యార్దులకు ఉపయోగం ఉంటుందన్నారు. గ్రామస్తులు అత్తోట రంగస్వామి, చందాడి రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ రాములు, బొప్పరాజు గురవయ్య, రిటైర్డ్ పీఈటీ సుబ్బారావు, కొండారెడ్డిపాలెం హెచ్ఎం మన్నం మాధవరావు, కాంప్లెక్స్ టీచర్సు చలంచర్ల రమణమూర్తి లెనినా, సునీత తదితరులు పాల్గొన్నరు. విజేతలుకు బహుమతులు: సభానంతరం వివిద ఈవెంట్స్‌లో నెగ్గిన ప్రధమ, ద్వితీయస్దానాలు పొందిన విద్యార్దులకు అతిధులచే నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చలంచర్ల సుబ్బారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జలదంకి, జనవరి26, ప్రభాతవార్త:** దేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం జలదంకి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ ప్రవేటు కార్యాలయాలలో మువ్వన్నెలజండాను ఎగురవేశారు. ఈసందర్భంగ ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ బ్రహ్మయ్య జండాను ఎగురవేసి వేడుకల విశిష్టతను గూర్చి తెలియజేశారు. దేశానికి పూర్తిస్థాయి స్వేఛ్ఛా వాయువులు అందిన రోజున ప్రజలందరు సుఖసంతోషాలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. తహసిల్‌దార్ కార్యాలయంలో తహసిల్‌దార్ ప్రమీల జాతీయ జండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంచిపెట్టారు. పాఠశాలల విద్యారినీ విద్యార్దులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమికోన్నత పాఠశాల అభివృద్ధికి సాయం అందిస్తా



**బిట్రగుంట జనవరి 26 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాళ్లూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి తనవంతు సాయం అందిస్తానని మాజీ సొసైటీ చైర్మన్ సుంకే మాల్యాద్రి నాయుడు చెప్పారు. తాళ్లూరు ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుంకే మాల్యాద్రి నాయుడు పాల్గొని బహుమతులు మరియు తినుబండరములు విద్యార్థులకు ప్రధానం చేసినారు. పాఠశాల అభివృద్ధి కి తన వంతు సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అమిరి శెట్టి వెంకయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ తిరుమల శెట్టి విజయలక్ష్మి తిరుమల శెట్టి రామచంద్రయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీసాయి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఉలవపాడు, జనవరి 26, ప్రభాతవార్త :** శ్రీసాయి పాఠశాల ఉలవపాడు నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కేవీ వెంకట శేషమ్మ మాట్లాడుతూ 1947 సంవత్సరంలో భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మేధాశక్తితో భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగ నిర్మించి 1950 సంవత్సరంలో పూర్తిగా అస్తగతం చేసుకున్నందుకు గాను వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగాఉందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలో ఉండే మన రాజ్యాంగం పాఠం ద్వారా ఉపాధ్యాయులు మరింత లోతుగా బోధించి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.మౌనిక, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఉలవపాడు, జనవరి 26, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లావణ్య, పోలీసు స్టేషన్‌లో ఎస్సై అంకమ్మ, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎన్.విజయ, వివిధ గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## పంటపాళెం ఎంపిపియుపిఎస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముత్తుకూరు, జనవరి 26, ప్రభాతవార్త :** పంటపాళెం ఎంపిపియుపిఎస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జెండా వందనం చేసారు. ఈ కార్యక్ర మంలో గ్రామపెద్దలు సర్పంచి ఆలపాక శ్రీనివాసులు, పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసి విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ పరుచూరి మల్లికార్జున్, అదానీ కంపెనీ యాజమాన్యం వారు పాల్గొని పిల్లలకు స్వీట్లు, జామెంట్రీ బాక్సులు, పెన్సిల్ బాక్సులు, ఒకడబుల్ రూళ్ నోట్ బుక్ బహుమతులుగా గ్రామపెద్దల చేతులమీదగా అందజేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారత్ సంవిధాన్ గౌరవ దివాస్



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త :** భారత్ సంవిదాన్ గౌరవ దివస్‌లో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండలంలోని కాళాయకాగొల్లు గ్రామం హరిజనవాడలో రూరల్ మండలాద్యక్షులు సిద్దన మనోహర్‌రెడ్డి ఆద్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతు రాజ్యాంగం యొక్క విశిష్టతను గురించి తెలియజేశారు. ప్రధాని నరేంద్రమోడి డాక్టర్ అంబేద్కర్ పుట్టిన, పెరిగిన, విద్యను అభ్యసించిన, రాజ్యాంగాన్ని రచించిన, వారు పరమపదించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్దాలుగా నామకరణం చేశారని అన్నారు. 2500 కోట్లు వెచ్చించి వాటి నిర్మాణాన్ని పూర్తి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గండి రఘురామయ్య, పెజ్జాయి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధికారప్రతినిధి గంజం పెంచలప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వన్నెపంట బాల రాఘవరెడ్డి, చీమల హరినారాయణ, 71 వ పోలింగ్ బూత్ అద్యక్షులు చీమల వెంకటరమణయ్య, సీనియర్‌నాయకులు నెల్లూరు బాలు సుబ్రమణ్యం, చల్లా రాము, జ్యోతి పెంచలయ్య తదితరులు పాల్గోన్నారు.

